## మాదిగలకు మంత్రి పదవులు ఇవ్వాలి

-మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కర్రె రమేశ్



రామాయంపేట, మే 31: రాష్ట్రంలో మాదిగలకు కాంగ్రెస్ సర్కార్ మంత్రి పదవులు ఇవ్వాలని రాష్ట్ర మాదిగ జేఏసీ జిల్లా చైర్మన్ కర్రె రమేశ్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం రామాయంపేటలో విలేకరుల తో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఎంతో మంది పార్టిలో చేరి పార్టీ నిర్ణయాల మేరకు దళిత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పనిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మలివిడత చేపట్టబోయే మంత్రి పదవుల్లో సాధ్యమైనంత వరకు మంత్రి పదవులు కట్టబెట్టాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రభుత్వం మంత్రి పదవులు, కార్పొరేషన్ పదవుల్లో మాదిగలకు పెద్ద పీట వేసిందన్నారు.

### తాళం వేసిన ఇంట్లో చోరీ



వెల్దుర్తి, మే 31: మండలంలోని మంగళపర్తిలో తాళం వేసిన ఇంట్లో దొంగలు చొరబడి నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మ్యాదరి నర్సింహులు బుధవారం ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి బంధువుల శుభకార్యానికి వెళ్లాడు. శనివారం తిరిగి వచ్చాడు. ఇంటి తాళం పగులగొట్టి ఉంది. దీంతో ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లోని బీరుతా తాళం పగులగొట్టి అందులో ఉన్న రూ. 45 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### లారీ బైక్ ఢీ ఒకరికి తీవ్రగాయాలు



రామాయంపేట, మే 31: లారీ బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన తొనిగండ్ల అటవీ ప్రాంతంలో జరిగింది. మండలంలోని కాట్రియాలకు చెందిన తిరుమల రాజిరెడ్డి రామాయంపేట నుంచి శుక్రవారం రాత్రి బయలుదేరాడు. మార్గమధ్యలో ముందు వెళ్తున్న లారీని గమనించక వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రాజిరెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్సులో రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

### గోవధ జరగకుండా చూడాలి

కౌడిపల్లి;మే31:గోవులను వధశాలకు తరలించకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజిపేట రాజేందర్ అన్నారు. శనివారం కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌లో స్థానిక నేతలతో కలిసి ఫిర్యాదు చేశారు. బక్రీద్ పండగ సందర్భంగా ఆహారం పేరిట గోవులను వధశాలకు తరలిస్తున్నారు. జంతువుల రవాణ చట్టం నిబంధనల ప్రకారం అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయనతో మండల కార్యదర్శి కృష్ణ పటేల్, హరీశ్‌గౌడ్, సుధాకర్, పలువురు ఉన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**HOUSE FOR SALE**

**670 Sq. Yards G+2 House For Sale:** Lavish Ground Floor with 10 Rooms for ideal Family living, Cars Parking place with 4 Borewells and Municipal Water connection, Lift place available. 1st Floor 4 Portions 2BHK Rented to 4 Tenants, 2nd Floor has 2BHK 9 Portions+Penthouse. Monthly Rental Income: Rs. 2,00,000 + Excellent investment opportunity.

**9652533534, 7416724970**

**WANTED**

★హెల్పర్లు, CNC ఆపరేటర్లు, TIG వెల్డర్లు. జీతం: 12,000/- నుండి 30,000/- + PF & ESI, కంపెనీ: S2 ఇంజినీరింగ్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్, ఖాజీపల్లి. సంప్ర: 7075474613.
NT-Prasad

**FINANCE**

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

**WANTED**

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణ చేయాలి
- 3 నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు
- కలెక్టర్ రాహుల్ రాజ్



కలెక్టర్ రాహుల్‌రాజ్



నర్సాపూర్‌లో మాట్లాడుతున్న ఆర్డీవో మహిపాల్‌రెడ్డి

మెదక్, మే 31 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం తెలిపారు. అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో జాతీయ పతాకావిష్కరణలో భాగంగా కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల తరఫున శకటాల్లను ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖులు, పుర ప్రముఖులు, అతిథులకు ఆహ్వాన పత్రాలు అందజేయాలని పేర్కొన్నారు. ప్రోటోకాల్‌ను అనుసరిస్తూ మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీవో, డీపీఆర్వో సంయుక్తంగా కలిసి తయారు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగేలా ఆ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జూన్ 2 ఉదయం 9.30 పతాక ఆవిష్కరణ గావించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. అగ్నిమాపక ఇంజిన్‌లు సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అందులో భాగంగా రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, బ్యాంకు లింకేజ్ కింద అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని వెల్లడించారు. వాటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుద్దీపాలతో అలంకరించాలని తెలిపారు.

### జిల్లా వ్యాప్తంగా భూ భారతి రెవెన్యూ సదస్సులు

జిల్లా వ్యాప్తంగా భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ నుంచి ప్రకటన విడుదల చేస్తూ ఈ నెల 3 నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులపై పంచాయతీ సెక్రటరీలకు షెడ్యూల్ పంపామని, ఒకరోజు ముందుగానే సంబంధిత గ్రామంలో టామ్ టామ్ చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తులను సబ్జెక్టులవారీగా విభజించుకోవాలని, తద్వారా వేగవంతంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది గ్రామాలకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఆయా గ్రామాల భూ రికార్డులు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలని తెలియజేశారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను నిర్ణీత సమయంలోగానే పూర్తి చేయాలన్నారు.

### రెవెన్యూ సదస్సుపై అవగాహన

నర్సాపూర్, మే31: నర్సాపూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్లకు రెవెన్యూ సదస్సులపై ఆర్డీవో మహిపాల్‌రెడ్డి శనివారం అవగాహన కల్పించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఏవో విజయలక్ష్మి, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### అల్లాదుర్గంలో..

అల్లాదుర్గం, మే31: మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో ఈ నెల 3 నుంచి 20 వ తేదీ వరకు భూ భారతి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ మల్లయ్య తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యలున్న రైతులు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

# ఆంజనేయ స్వామి దయతో అందరూ బాగుండాలి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో విగ్రహాల ప్రతిష్ఠాపన
- వెల్దుర్తిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కౌడిపల్లి: ముట్రాజ్‌పల్లిలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే




నర్సాపూర్: ప్రత్యేక పూజలు జరిపిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

కౌడిపల్లి, మే31: ఆంజనేయ స్వామి దయతో ప్రజలందరూ బాగుండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి కోరుకున్నట్లు తెలిపారు. శనివారం మండలంలోని ముట్రాజ్‌పల్లిలో నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆమె హాజరై, స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

### ఘనంగా రేణుకామాత విగ్రహ ప్రతిష్ఠ

నర్సాపూర్, మే31: మండలంలోని గొల్లపల్లిలో ఆలయ నిర్మాత రాధామల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో రేణుకా మాత విగ్రహ ప్రతిష్ఠపన శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ, ఆలయ నిర్మాత రాధామల్లేశ్‌గౌడ్ దంపతులు యంత్ర ప్రతిష్ఠ, మూర్తిప్రతిష్ఠ, మహబలి నివేదన, పూర్ణాహుతి, రేణుకా జమదగ్ని కల్యాణం, కలశోద్వాసన, మహాదాశీర్వచనం తదితర కార్యక్రమాలు చేపట్టారు. డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వివిధ పార్టీ ల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

### విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే హాజరు



వెల్దుర్తిలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

వెల్దుర్తి, మే 31: బస్వాపూర్‌లో జరుగుతున్న నూతన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి శనివారం హాజరయ్యారు. హోమంలో పాల్గొని, నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామదేవతలను ప్రతిష్ఠించుకోవడం శుభసూచకమన్నారు. అనంతరం దామరంచ గ్రామానికి చెందిన కర్రోళ్ల పోచమ్మకు రూ.24 వేలు, ఆరెగూడెం గ్రామానికి చెందిన కౌడె అనూషకు రూ. 2.55 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, శేఖర్, అశోక్‌రెడ్డి, మల్లేశం ఉన్నారు.

## ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



పోతాన్‌పల్లిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

చేగుట,మే31: గ్రామాల్లోని ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మాసాయిపేట తహసీల్దార్ వసంత తెలిపారు. ఉమ్మడి చేగుంట మండలంలోని పోతాన్‌పల్లి గ్రామంలో సివిల్స్ రైట్ డే సందర్భంగా శనివారం చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో కులం పేరుతో ఎస్సీ, ఎస్టీలను దూషిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ధన్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి అశోక్, నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్ బాలసాయి హరిప్రసాద్, ఆటవీశాఖ చైర్మన్ అంజిరెడ్డి, ఎర్ర యాదగిరి, మాజీ వార్డు సభ్యులు ఎల్లం, శ్రీకాంత్, శేఖర్‌రెడ్డి, శ్రీరాములు, కనకరాజు, సాయి, శేఖర్, అనిల్, చంద్రయ్య, మల్లయ్య, భిక్షపతి, అంజయ్య, పెంటయ్య, నరసయ్య, సత్యనారాయణ, యాదగిరి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు



మల్లంపేట సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

పాపన్నపేట, మే 31: మోతాదుకు మించి ఎరువులు వాడొద్దని ఐసీఏఆర్ శాస్త్రవేత్త డాక్టర్ పాపారావు, ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రసన్న, తునికి శాస్త్రవేత్త శ్రీనివాస్ సూచించారు. శనివారం మల్లంపేటలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 12 వరకు వివిధ గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఏవో నాగమాధురి, ఏఈవోలు జనార్దన్, రజిత, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ, గంగమ్మ ఆలయాల్లో చోరీ



నిజాంపేట, మే31: మండలంలోని కల్వకుంటలోని పెద్దమ్మ, గంగమ్మ తల్లి ఆలయాల్లో శుక్రవారం అర్ధ రాత్రి దొంగలు పడ్డారు. ఆలయ తాళాలు పగులగొట్టి 4 తులాల వెండి అభరణాలు, హూండీలోని నగదును ఎత్తుకెళ్లారు. శనివారం ఆలయాల వద్దకు ఎస్సైలు రాజేశ్, సృజన చేరుకుని విచారణ చేపట్టారు..

## ఉపాధ్యాయుల సర్దుబాటును రద్దు చేయాలి

వెల్దుర్తి, మే 31: విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేపట్టాల్సిన ఎస్‌జీటీ ఉపాధ్యాయుల సర్దుబాటును పాఠశాలలు ప్రారంభానికి ముందే ఎలా చేపడతారని, ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్ణయం ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని, పాఠశాలలను నిర్వీర్యం చేసేలా, పేద విద్యార్థులకు అన్యాయం చేసేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అధిక దిగుబడులు వచ్చే వంగడాలకు ప్రాధాన్యమివ్వాలి: ఏవో



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ, కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేతలు

చేగుట, మే31: అధిక దిగుబడులు ఇచ్చే సన్న, దొడ్డురకం వరి వంగడాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయ శాఖ అధికారి హరిప్రసాద్, కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేతలు పేర్కొన్నారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ శాఖ వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నార్సింగి మండలంలోని భీంరావ్‌పల్లిలో శనివారం వ్యవసాయశాఖ, కృషి విజ్ఞాన కేంద్రం తునికి ఆధ్వర్యంలో వానకాలంలో మేలు రకమైన అధిక దిగుబడులు వచ్చే వంగడాలపై రైతులకు అవగాహన కల్పించారు. కూరగాయ పంటలకు, పండ్ల తీగలకు సేంద్రియ ఎరువులతో తయారు చేసిన ఎరువులను వాడుకోవాలని సూచించారు. ఇంటికి సరిపడా కూరగాయలను రైతులు స్వయంగా పండించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాయనాయుడు, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ భార్గవి గుగులోతు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ ఐఐఆర్ రాజేంద్రనగర్ హైదరాబాద్ శాస్త్రవేత డాక్టర్ ప్రనూష, వ్యవసాయ విస్తరణ అధికారి విజృంభణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు



నర్సాపూర్ కోర్టులో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎక్సైజ్ ఎస్సై రాఘవేంద్రరావు

నర్సాపూర్, మే31: మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడితే, విక్రయించిన వ్యక్తులపై చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని ఎక్సైజ్ ఎస్సై రాఘవేంద్రరావు హెచ్చరించారు. శనివారం నర్సాపూర్‌లోని కోర్టులో పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని మండల లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువత, ప్రజలు పొగాకు, గుట్కా, పాన్‌మసాలా తినవద్దని తద్వారా ప్రాణాంతక వ్యాధులు ప్రబలి జీవితాలు నాశనం అయ్యే పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ దవాఖాన వైద్యుడు నవీన్, న్యాయవాదులు స్వరూపారాణి, ఏ.శ్రీనివాస్, రవినాయక్, ఏపీఎం గౌరీశంకర్, ఏపీవో అంజిరెడ్డి పాల్గొన్నారు.

## అంటరానితనాన్ని నిర్మూలించాలి



చల్మెడలో పౌరహక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న ఆర్ఐ ప్రీతి

నిజాంపేట, మే31: అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆర్ఐ ప్రీతి అన్నారు. శనివారం చల్మెడ కబీరు వద్ద నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆర్ఐ మాట్లాడారు. పౌరహక్కుల దినోత్సవంలో తహసీల్దార్, ఎంపీడీవో, వసతిగృహం వార్డెన్, పోలీస్ అధికారులు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు రైతునేస్తం రుణాలు



మహిళా రైతుకు చెక్కు అందజేస్తున్న చైర్మన్ బాదె చంద్రం

రామాయంపేట, మే 31: రైతు నేస్తం పథకం కింద అర్హులైన రైతులకు భూ అభివృద్ధి కోసం రుణాలు ఇవ్వనున్నట్లు రామాయంపేట సొసైటీ చైర్మన్ బాదె చంద్రం పేర్కొన్నారు. శనివారం రామాయంపేట సొసైటీ కార్యాలయం లో నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన మహిళా రైతు బురాని లక్ష్మికి రూ.9 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడాడుతూ రైతు నేస్తం పథకంలో భూ అభివృద్ధికి ఒక ఎకరానికి రూ.3 లక్షల రుణం చొప్పున అప్పు ఇస్తారు. రెండు మండలాల్లో అర్హులైన రైతులు తమ భూమిపైన సొసైటీలో దరఖాస్తు చేసుకుంటూ ఈ పథకం ద్వారా రుణాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సీఈవో నర్సింహులు ఉన్నారు.

## వీక్షిత్ కృషి సంకల్ప అభియాన్‌పై అవగాహన



కల్వకుంటలో వీక్షిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు

నిజాంపేట,మే31: మండలంలోని నందగోకుల్, కల్వకుంట గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు వీక్షిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంను శనివారం నిర్వహించారు. శాస్త్రవేత్తలు చిన్నబాబునాయక్, జేసుదాసు, శ్రీకాంత్‌లు వానకాలం పంటల నిర్వహణ, వరిలో యాజమాన్య పద్ధతులు, దేశ మంత్రిత్వశాఖ అందిస్తున్న వివిధ స్కీముల వివరాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల ఏవో సోమలింగారెడ్డి,ఏఈవోలు శ్రీలత, మౌనిక, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

## పంపిణీకి సిద్ధంగా పాఠ్యపుస్తకాలు



రామాయంపేట, మే 31: మండలానికి సం బంధించిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు త్వరలోనే పంపిణీ చేయనున్నట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండల వనరుల కేంద్రంలో మాట్లాడుతూ 1 నుంచి 10 తరగతుల వరకు 30 వేల పాఠ్య పుస్తకా లు అవసరం ఉంటాయని, ప్రస్తుతం 21వేల పుస్తకాలు వచ్చాయన్నారు. బడిబాట లో మరికొంత మంది విద్యార్థుల అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఆయనతో ఆర్‌పీలు సంతోష్, శంకర్, రాజు ఉన్నారు.

## విత్తనాల ట్రాక్టర్ పట్టివేత



విత్తనాల ట్రాక్టర్‌ను తనిఖీ చేస్తున్న ఏవో ఝాన్సీ

వెల్దుర్తి, మే 31: నాసిరకం వరి విత్తనాలు తరలిస్తున్నారన్న సమాచారంతో శనివారం వెల్దుర్తి పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఏవో ఝాన్సీ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి విత్తనాల ట్రాక్టర్‌ను పరిశీలించారు. విత్తనాలను తరలిస్తున్నవారు సంబంధిత పత్రాలను ఏవోకు అందజేశారు. వాటిని పరిశీలించిన ఏవో విత్తన కంపెనీలు ప్రత్యేకంగా సిద్ధం చేసిన విత్తనాలని, విత్తనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నాయన్నారు. అనంతరం విత్తనాల ట్రాక్టర్‌ను పోలీసులు వదిలిపెట్టారు.

## అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం



నిజాంపేట, మే31: నిజాంపేట శివారులోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో కూలి పనిచేసే బీహార్‌కు చెందిన మహిళ మనిషేదేవ్ గర్భిణి. ఆమెకు పురిటినొప్పులు రావడంతో108కు ఫోన్ చేసి, అంబులెన్స్ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవమైంది. ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఈఎంటీ స్వామి తెలిపారు. ఆశవర్కర్లు లక్ష్మి, గౌరి, పైలట్ సురేశ్ ఉన్నారు.

## విద్యుత్ శాఖ నిరక్ష్యానికి మూగజీవాలు బలి



గొల్లపల్లిలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మూగజీవాలు

నర్సాపూర్, మే31: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నాలుగు మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. ఎన్నిసార్లు విన్నవించుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కపోవడంతో ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని గొల్లపల్లిలో కొన్ని రోజుల క్రితం విద్యుత్ స్తంభం కూలి వైర్లు తెగిపడి నేలపై పడ్డాయి. ఈ తీగలను సరిచేయాలని గ్రామస్తులు ఎన్నిసార్లు కోరినా అధికారులు పెడచెవినపెట్టారు. శనివారం గడ్డి మేసుకుంటూ వెళ్లిన చాకలి బాషయ్యకు చెందిన రెండు గేదెలు, ఒగ్గు రాములుకు దుడ్డె, ఓ పెంపుడు కుక్క విద్యుత్ తీగలకు తగిలి, మృతిచెందాయి. విద్యుత్ వైర్లు తెగిపడి నెల రోజులు గడుస్తున్నా అధికారులు మరమ్మతులు చేయడంలేదని గ్రామస్తులు ఆరోపించారు.

## తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి

నర్సాపూర్, మే31: ప్రస్తుత డైస్ సంఖ్య ఆధారంగా ఈ నెల 13 లోపు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ప్రభుత్వం గత నెల 30న ఇచ్చిన ఉత్తర్వులు ఉపాధ్యాయులు, విద్యా వ్యవస్థను అయోమయానికి గురి చేసినట్లు పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం పూర్తయ్యే సరికి ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. బడిబాట అనంతరం ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో 60 మందికి ఇద్దరే టీచర్లు, 90 మందికి ముగ్గురు టీచర్లు అని ఉత్తర్వులు ఇవ్వడం అసమంజసమైన విధానమని అన్నారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడు తరగతికి ఒక గది ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉన్నప్పుడే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి వ్యవస్థను పరిశీలించకుండా పాఠశాలలు తెరిచే ముందు సర్దుబాటు పూర్తిచేయాలని ఉత్తర్వులు ఇవ్వడం విద్యావ్యవస్థలో గందరగోళానికి దారితీసిందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు పెంచడానికి పీఆర్టీయూ సంఘం నిరంతరం కృషి చేస్తుందని, హేతుబద్ధంగా ఆమోదయోగ్యంగా విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం సర్దుబాటు చేస్తే స్వాగతిస్తామని అన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రామాయంపేట, మే 31: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బంది పేర్కొన్నారు. శనివారం డి.ధర్మారం పీహెచ్‌సీలోని శివ్వాయపల్లిలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కీళ్ల నొప్పులు, కళ్ల తిరుగడం తదితర వ్యాధులకు ఆరోగ్య సిబ్బంది మాత్రలు ఉచితంగా అందజేశారు.